కథ


2002 ఆగస్ట్ నెల.

టి.జె.ఎస్.. జార్జ్ తన పత్రికా వ్యాసంగంలో అందజేసిన వార్త శీర్షిక 'జంతువుల్లాగే మనుషుల్ని కూడా బోనుల్లో వుంచుతామా?'

వార్తా కథనం యిది.

'ఎవరికి ఎలాంటి అనుమానం కలగనిరీతిలో పాఠశాల బాలికలను వుచ్చులో బిగించి, మజా చేసుకోవడానికి రాజకీయనాయకులకు కానుకగా సమర్పించుకున్నప్పుడు మనం 'సార్త్‌జీ బార్ట్‌మన్' ను గుర్తుకు తెచ్చుకోవాలి.

మన ఆదిమవాసులను వారి సొంతగడ్డనుంచి తరిమేసినప్పుడు, ఒక జాతి మరోజాతిని ద్వేషించాలంటూ పాఠాలు చెప్పినప్పుడు మనం సార్త్ జీ బార్ట్‌మన్‌ను తప్పక గుర్తుకు తెచ్చుకోవాలి.



కాన్పూర్‌లో రోడ్లమీదనే నిత్యకృత్యంగా బాలికలపై చేయిచేసుకుంటున్నప్పుడు, ముంబయిలో ఓ రైల్వే కంపార్ట్‌మెంట్‌లో ఓ బాలిక మానభంగానికి గురైనప్పుడు, అండిపట్టిలో నవజాత స్త్రీ శిశువులపై సంహారాల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నప్పుడు, మహిళలపై నేరాల విషయంలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాజ్యాలు జాతీయ రికార్డులు నెలకొల్పుతున్నప్పుడు... మనం తప్పనిసరిగా సార్ట్‌జీ బార్ట్‌మన్‌ను గుర్తుకు తెచ్చుకోవాలి.

యింతకీ యీ సార్ట్‌జీ బార్ట్‌మన్ ఎవరు?

తన యిరవై ఏడేళ్ల వయస్సులో, 1816 వ సంవత్సరంలో మరణించిన సార్ట్‌జీ బార్ట్‌మన్ ఓ దక్షిణాఫ్రికా మహిళ. అతి దయనీయమైన రీతిలో మరణించిన ఆమెను 186 సంవత్సరాల తరువాత గతమాసం ఖననం చేశారు. ఆమె అంత్యక్రియల్లో ఎంతో మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు. దీన్నిబట్టి సార్ట్‌జీ బహుశా జాతి వివక్షను ప్రతిఘటించిన ఓ జాతీయవాద నాయకురాలేమోనని వూహిస్తుండవచ్చు.

కానీ, యిది నిజంకాదు.

క్రయవిక్రయాలకు, వినియోగ దుర్వినియోగాలకు గురయిన ఓ మహిళ. ఫ్రాన్స్‌లోని ఓ జంతువుల బోనులో నగ్నంగా మరణించింది.

నాగరికత గురించి గంటలు గంటలు నిర్విరామంగా మాట్లాడే తెల్లవాడి తలలోని మహత్తర ఆశయమే ఆమె కథ.

సార్ట్‌జీ ఆఫ్రికాకు చెందిన ఖోయ్యాన్ తెగకు చెందిన మహిళ. వాళ్లను తెల్లవాళ్లు అప్పట్లో బుష్‌మన్‌లని పిలిచేవాళ్లు. నాలుగు వందల ఏళ్ల క్రితం వాళ్లు యీ దేశంలో స్థిరపడడానికి వచ్చినప్పుడు యిటువంటి వాళ్లను నరికి పారేయ్యడమే వాళ్ల ప్రథమ ప్రాధాన్యత.

కానీ, వాళ్లు సార్ట్‌జీని నరికెయ్యలేదు. పొంగుకొచ్చిన పిరుదులు, విశాలమైన వక్షోజాలు ఆ తెగ మహిళల ప్రత్యేకత. బహుశా యీ ప్రత్యేకత సార్ట్‌జీలో కాస్త ఎక్కువగానే వుందేమో! అందుకే, ఆమెను చూసిన ఓ బ్రిటీష్ సర్జన్ మనస్సులో ఏవేవో వింత వూహలు అలుముకున్నాయి. అతను ఆ తెగవాళ్లనుంచి ఎక్కువ మొత్తంలో సార్ట్‌జీని కొనుగోలు చేశాడు.

సిరా నలుపురంగులో విచిత్రమైన మేనివంపులు కలిగి, ఆఫ్రికన్ పొరల్లో బలిసిన ఓ విలక్షణమైన జంతువును యీ ఇంగ్లీష్ దొర లండన్‌కు తీసుకునివెళ్లి బోనులో పెట్టి ప్రదర్శించాడు. నగ్నంగానే అని వేరుగా చెప్పనవసరం లేదు. జంతువులను వుంచే ప్రదర్శనశాలలో వాటికి వస్త్రాలు కప్పి మరీ ప్రదర్శించేటంత వెర్రివారు కారు లండన్ వాసులు.

సంపూర్ణ యవ్వనవికాసంలో, స్పష్టమైన మేనివంపులతో వున్నది కనుక యీ ప్రత్యేకమైన జంతువును చేతులతో తాకి కొంగ్రొత్త అనుభూతి చెందడానికి సందర్శనలకు అవకాశాన్ని కల్పించారు.

కాస్త సాహసవంతులయిన వాళ్లు స్వల్ప సమయాలకోసం ఆ పాత జంతువును అద్దెకు తీసుకొని మరింత సౌందర్యాన్వేషణకు పూనుకున్నారు. ఆమె యిష్టాయిష్టాలతో సంబంధం లేకుండా ఓ బజారు వ్యభిచారిణిగా వుపయోగించుకున్నారు.

కొంతకాలం గడిచిన తరువాత ఆ యజమాని మరో వ్యక్తిని ఆశ్రయించాడు.

అతను ఓ జంతు శిక్షకుడు. ఆమెకు సరికొత్త విన్యాసాలు నేర్పించి ప్యారిస్‌లో ప్రదర్శనకు పెట్టాడు.

ఆమె నగ్న దేహంలోని వివిధ భాగాలను పరీక్షించి చూసి, ఓ వింత అనుభూతి పొందడమన్నది యిప్పుడు ఫ్రెంచి దేశీయుల హక్కుగా మారింది.

అధికకాలంపాటు చలికి గురయి మరణించిందామె. యీ అవమానాలకు అక్కడితో చరమగీతం పాడలేదు. ఆమె మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోసి, మెదడును, మర్మాంగాలను ఫార్మాల్డిహైడ్‌తోపాటు సీసాల్లో భద్రపరిచారు.

యీ చరిత్రను తెలుసుకున్న విల్లా బోజెక్ అనే ఓ సౌతాఫ్రికన్ కవి ఫ్రెంచి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన తరువాత ఆమె భౌతిక శిథిలాలను విడుదల చేసింది. వాటి అంత్యక్రియల్లో పాల్గొన్న ఆ కవి 'సార్ట్‌జీ ఆత్మ ఆక్రోశం నాకింకా వినిపిస్తూనే వుంది. కనీసం యిప్పుడయినా ఆమె బాధ, అవమానం అంతమయ్యాయని భావిస్తున్నాను.

0000

సెప్టెంబర్ నెల 2002, చివరి రోజులు.

ఆరోజు వార్త-

'గతరాత్రి ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో నిద్రిస్తున్న ఓ డెబ్బైయేళ్ల స్త్రీపై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడినట్లు, పోలీసులు ఆ యువకుడిని పట్టుకుని బేడీలు వేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆలస్యంగా అందిన వార్తవల్ల తెలుస్తోంది.'

***

అది అక్టోబర్ నెల, 2002.

మతమే ముఖ్యంగా భావించే ఓ దేశం.

ఆ దేశం కొసలో వున్న రెండు వూళ్ల మధ్య జరిగిన ఓ కథ ఇది.

అటు ఇటు ప్రయాణం సాగించేవారు ఆ రెండు వూళ్లల్లోని ప్రజలు. దాదాపూ అందరూ పూరిగుడిసెల్లో జీవితాలు సాగించేవారే కావడంతో అటువైపు వూరికి చెందిన ఓ మతాధికారి రెండు వూళ్లను పర్యవేక్షిస్తుండేవాడు.

ఒకరోజు ఉదయం.

యింకా ఆకాశంలో చీకటి తొలగిపోలేదు.

కానీ, వెలుతురు దూరడానికి కూడా భయపడే పూరిగుడిసెల్లో మాత్రం కదలికలు అప్పటికే ప్రారంభమయ్యాయి.

యిటువైపు వున్న చెరువుగట్టుక్రింద ఓ పూరిగుడిసె. అందులో ఓ



## నవ్వుల పాలైంది!

**'కయామత్' చిత్రంలో అజయ్ దేవగణ్‌తో చేసిన నేహాధూపియాను, ఒక ఆడ్ కంపెనీ వారు తమ ప్రకటనలో చేయవమంటే, నేహ 75 లక్షల రూపాయలివ్వాలందట. అఫీషియల్‌గా అయితే కోటి రూపాయలందిట. దానికి వాళ్లు, "ఆ మాత్రానికి నీ దాకా ఎందుకూ రావటం? రాణీముఖర్జీ, ప్రీతీజింటా ఉన్నారుగా?" అనేసి నవ్వేసి, వెనుదిరిగారట. అయినా ఇంతిదిగా డబ్బు సంగతి మాట్లాడటం నేహకు అజయ్ నేర్పించాడేమిటి చెప్మా? అనుకుంటున్నారట!**

చిన్నకుటుంబం. మొత్తం ముగ్గురు. ఒక తల్లి, బహుశా మధ్య వయస్సుదాటి వుండవచ్చు. యుక్తవయస్సులో వున్న ఓ కూతురు. పదేళ్లు దాటిన ఓ కొడుకు. అప్పటికే తల్లి పొలానికి వెళ్లిపోయింది. కూతురు గుడిసె బయటచేరి చల్లగాలిని ఆస్వాదిస్తోంది. కొడుకు ఏం తోచక చెరువుగట్టు మీదికి పారిపోయాడు.

మఠాధికారి తన నలుగురు అనుచరులతో యిటువైపు వున్న చెరువుగట్టుమీద అటూ యిటూ పచార్లు చేస్తున్నాడు. ఆరోజు చెయ్యాల్సి పనులను గురించి అనుచరులతో చర్చిస్తున్నాడు.

అకస్మాత్తుగా ఆ మఠాధికారి దృష్టి కొంచెం అవతలగా వున్న పెద్దరాయి పక్కన ఆ పిల్లవాడు తన తొమ్మిదేళ్ల చిన్నారితో చెట్టాపట్టాలేసుకుని ఆడుకుంటూ వుండడం చూశాడు. యింకా సూర్యుడు యింట్లోంచి బయటకి రాకపోయినా, ఆ మఠాధికారి కళ్లల్లోంచి వెలువడిన చంద్రనిప్పులు కొంతసేప టివరకూ ఆ ప్రాంతాన్ని వెలుగుతో నింపివేశాయి. పళ్లు బిగబట్టి కొరకుతూ వుంటే, అనుచరులు ఆశ్చర్యంతో తమ యజమానిని చూడసాగారు.

'గుడిసెలో వుండే ఓ బీద పిల్లవాడు రెండు గ్రామాల మఠాధికారి కూతురి చెయ్యి పట్టుకుని, చెట్టాపట్టాలేసుకుని నడవడమా? యిది చివరికి ఎక్కడికి పోతుంది? రేపు మరొకడు యిలానే నా చిన్నారిని సమీపించి, చెయ్యి పట్టుకుంటే? ఓహ్! నేనేమవాలి? నా మఠమేం కావాలి? యిది శాశ్వతంగా వుండే చెరిగిపోని మచ్చలా అవుతుందా? ఏమో! దీనికి విరుగుడేమిటి? ఒకవైపు యవ్వనం, మరోవైపు కండలు తిరిగిన అనుచరులు తమ అధికారి కోపానికి అర్థమేమిటో అర్థంకాక చూస్తున్నారు. కోటి సూర్యప్రభల కాంతికి సమానమైన ఆలోచన మఠాధికారి మెదడులో టక్కున వెలిగింది.

"మీరు నలుగురూ వెంటనే చెరువుగట్టుకింద వున్న ఆ అమ్మాయిని చెరిచి రండి. యిది నా ఆజ్ఞ! అంతేకాదు. యిది దైవాజ్ఞకూడా!"

ఎంతో విశ్వాసపాత్రులు. అందులోనూ మెదడు మోకాళ్లలోకి జారిపోయి చాలా కాలమైపోయింది. యిక ఆజ్ఞలకు ఎదురు జవాబిచ్చే ఓపిక వాళ్లకెక్కడిది? వెంటనే హూంకరించారు. కొదమసింహాల్లా ఆ గుడిసెమీద పడ్డారు.

అప్పటికే ఆ అమ్మాయి గుడిసెలోకి చేరింది. వంట చెయ్యడానికి సిద్ధమవుతోంది.

ఒక్కసారిగా వూడిపడిన ఆ నలుగురు యువకుల్ని చూసి బెదిరిపోయింది. దిక్కుతోచని స్థితిలో "ఏం కావాలి?" అని దీనంగా అడిగింది.

"మాకేం వద్దు" అంటూ ఆ నలుగురు యువకులు ఆమె మీద పడ్డారు. క్షణాల్లో ఆమె జీవితాన్ని చింపిన విస్తరిని చేశారు. విజయగర్వంతో బయటకి వచ్చి క్షణాల్లో చెరువుగట్టు చేరారు.

మఠాధికారి ఎంతో సంతృప్తితో అటువైపుకు నడవమని ఆజ్ఞాపించాడు.

పెద్దరాయి దగ్గరవున్న చిన్నారి తండ్రితో వచ్చి చేరింది.

గబ గబ నడుస్తోంటే, చిన్నారి తండ్రితో యిలా అంది "నాన్నగారు, నేను కాలుజారి చెరువులో పడితే యీ అబ్బాయి చెరువులోకి దూకి నన్ను రక్షించాడు. యీ రాయిమీదికి చేర్చి నాకు వుపచారాలు చేశాడు. ఎంతో మంచివాడు. యీ అబ్బాయి లేకపోతే, నేను మీకు యిలా కనబడి వుండేదాన్ని కాదు. దేవుడే యీ అబ్బాయి రూపంలో వచ్చాడనుకుంటాను నాన్నగారు."

మఠాధికారి ముఖం విచారంతో నిండింది. కానీ, మరుక్షణంలోనే ముఖం వికృతరూపం దాల్చింది. 'హ్! అయినా, ఆ బీద పిల్లెక్కడ? మఠాధికారి కూతురెక్కడ? ఏం ఫరవాలేదు. అంతా సవ్యంగానే జరిగింది. ఏమీ భయపడాల్సిన అవసరం లేదు. ఆ దేవుడు రాసిపెట్టివుంటేనే యిటువంటివి జరుగుతాయి. నా ఉద్దేశంలో యిది తప్పకుండా దేవుని ఆజ్ఞలతోనే జరిగింది'.

మరుసటి రోజు పంచాయతీ జరిగింది. దెబ్బతిన్న కుటుంబానికి నెలరోజులపాటు వంటకు సరిపడే సరుకులు అందజేయడానికి తీర్మానం జరిగింది. అంతే కాదు. తీర్మానం ఎంతో చక్కగా అమలయ్యింది కూడా!

***

ఫిబ్రవరి 14.

ఈ తేదీకోసం ప్రపంచంలోని అన్ని దేశాలు ఒకే రకంగా వూగిపోతాయి.


ఈ తేదీ చూసిన చిన్నా, పెద్ద, అందరూ పులకించిపోతారు, ప్రేమజ్వరంతో.

భారతదేశం, అందులోనూ ప్రేమపిపాసులయిన తెలుగువాళ్లను గురించి యింక చెప్పనవసరమే లేదు.

స్వంత బుద్ధిని వదిలిపెట్టడంలోను, పక్కవాళ్లను అనుకరించడంలోను అగ్రగణ్యులు. అటువంటప్పుడు వెస్టర్న్ మ్యూజిక్ అంత తియ్యని వాలెంటైన్‌డేనే మరిచిపోతే యింక జీవితాలకు విలువేముంటుంది?

**అనవసరమైనవి చెయ్యను!**

అని కచ్చితంగా చెబుతున్నాడు జాన్ అబ్రహామ్. 'సాయా' చిత్రంలో తారాశర్మతో లైంగికక్రీడ దృశ్యాలున్నాయట. అట్లాంటి దృశ్యాల్లో చేయటం వల్ల నటుడుగా ఇమేజ్ ఎలా ఏర్పడుతుందని ఓ అభిమాని అడిగితే, "భార్యాభర్తలుగా నటిస్తున్నాం కనుక చిత్రంలో కాసెని రొమాంటిక్ సీన్స్ వున్నాయంతే. విపరీతశృంగార దృశ్యాలేమీ లేవు. బోల్డ్‌షాట్స్ చేయటం నాకిష్టం కానీ. కథకు అనుగుణంగా మాత్రమే. కథలో లేనిదేదీ సరదాగా నేను చెయ్యను!" అన్నాట్ట కాస్త కోపంగా.



దృశ్యం, హైదరాబాద్.

ఆరోజు అప్పటికే టిప్ టాప్‌గా తయారయి, ఏడుగుర్రాల రథంపై రోడ్డుమీదకి గబగబా వచ్చి చేరాడు సూర్యారావ్.

సూర్యారావ్‌తో సమానంగా పోటీపడి మరీ బయటికి వచ్చేస్తున్నారు కాలేజ్ స్టూడెంట్స్. అన్ని కాలేజీల దగ్గరా ఒకటే పండగ వాతావరణం. ఏదో చేసెయ్యాలన్న తపన, ఏదో కావాలన్న కోరిక. వెరసి, ముఖాలమీద చిరునవ్వుల చిందులు. అంతేకాదు. అచ్చం రోమ్‌లోనే వున్నామన్న అనుభూతి.

కాని, రోమ్ కాలిపోతోంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించాడని ఎవరు చెబుతారు? యిది రోమ్ కాదని, మురికి మూసీ పక్కన వెలిసిన మురికి నగరమని ఎలా చెబుతారు?

ఆ వీధిలో వున్న గర్ల్స్ హాస్టల్ దగ్గరికి ఒక వ్యాన్ వచ్చి ఆగింది. ఆ వ్యాన్‌లో నుంచి ముగ్గురు, నలుగురు యువకులు కిందికి దిగారు. వీళ్లతోపాటు జీన్స్‌ప్యాంట్ టక్ చేసిన ఒక యువతి దిగింది.

గర్ల్స్ హాస్టల్ లోపలికి నడిచి, మ్యాట్రన్ వున్న రూమ్‌లోకి ప్రవేశించారు.

"మేడమ్, మేమే మీకు ఆహ్వానాన్ని అందజేసింది. యీసారి ప్రోగ్రాంలైవ్. కనుక హుషారుగా వుంటుంది. మీ గర్ల్స్‌ని పిలిస్తే, ఓ పనయిపోతుంది" అన్నదా యువతి.

క్షణాల్లో హాస్టల్‌లోని గర్ల్స్ అందరూ బిలబిలవచ్చి లైన్లో నించున్నారు.

"ఓ.కే! ప్రోగ్రాం స్టార్ట్ చేద్దామా?"

"ఓ.కే!" ఏక కంఠంతో జవాబిచ్చారు గర్ల్స్.

కెమేరా కదలడం ప్రారంభమయ్యింది.

మైక్ దడదడలాడడం మొదలయ్యింది.

"మొదట... ఎవరు?..."

"నేను!" ఓ అమ్మాయి చెయ్యెత్తింది.

"ఓ.కె! అయితే, మొదట నన్ను నేను పరిచయం చేసుకుంటాను. నేను, హారిక... మీకందరికీ బాగా, బాగా తెలుసు. యాంకర్!... యా! వీళ్లు మా టీమ్. యివ్వాళ వాలెంటెన్‌డే. యిది మీకందరికి తెలుసా?"

"ఓ! తెలుసు." ఏకకంఠంతో జవాబిచ్చారు అమ్మాయిలు.

"గుడ్! వెరీ గుడ్! బాగా నాలెడ్జ్ వుందన్నమాట అందరికి. యీసారి ప్రోగ్రాం లైవ్ టెలికాస్ట్. అందువల్ల మీరందరూ వీలయినంత ఉత్సాహంగా జవాబివ్వాలి. ఓ.కే!"

"ఓ.కె!"

ఆ. యిప్పుడు చెప్పు, నీ పేరేమిటి?"

"నాపేరు పద్మిని. అందరూ ముద్దుగా 'పద్దూ' అని పిలుస్తారు."

"నీ బాయ్ ఫ్రెండ్ కూడానా?"

"ఆ, ఏం బాయ్ ఫ్రెండ్ లేండి. ఏ మాత్రం బాగులేదు."

"అదేం?"

"అవును. సినిమాకు వెడతామా, అక్కడ నా చేతిని తన చేతిలోకి తీసుకుంటాడు. అంతే!"

"అంతేనా?"

"ఆ. వట్టిబోర్! యింటర్వెల్‌లో ఏ పాప్‌కార్నో కొనిపెడతాడు. మళ్లీ మామూలే! అంతకు మించి ఏమీ చాతకాదు. అందుకే, బాగుంటుందని 'పాప్ కార్న్" అని పేరు పెట్టా."

"మరీ నెక్స్..."

"ప్చ్! యీసారికి యీ వాలెంటెన్‌డే యిలానే చప్పగా ముగుస్తుందనుకుంటాను. కనీసం నెక్స్ట్ యియర్‌కి బెటర్‌లక్ చెప్పాలి మీరు."

"ఓహ్! ష్యూర్! విష్‌యూ ఆల్ సక్సెస్."

"ఓ! థాంక్యూ వెరీ మచ్!"

"నెక్స్?"

"నాకు చాన్స్ యివ్వండి. నేను చెప్పాలనుకుంటున్నాను."

"ఓ.కె.! చెప్పు."

"నాపేరు ప్రియ. నా బాయ్ ఫ్రెండ్ మదన్, అంటే మదన్ మోహన్. వెరి వెరీ యంగ్ అండ్ స్మార్ట్! నన్ను చాలా లైక్ చేస్తాడు. యిద్దరం, చాలా చాలా అంటే వెరీ ఫ్రీగా మూవ్ అవుతాం."

"మరి యివాళ్టి ప్రోగ్రాం?"

"ఓహ్! చాలా టైట్ ప్రోగ్రాం. మధ్యాహ్నం పిజ్జా కార్నర్. ఆ తరువాత మ్యాటినీ. నెక్స్ ఎక్స్‌ప్రెస్సో కాఫీ, స్నాక్స్. ఫస్ట్ షో ఆల్‌రెడీ రిజర్వ్‌డ్. ఆ తరువాత త్రీస్టార్‌లో డిన్నర్. బ్యాక్ టు హాస్టల్. అంతే!"

"నెక్స్!"

"మిస్, నాక్కూడా ఛాన్స్ ఇవ్వండి."

"ఓ.కె.! ఓ.కె.! ప్రొసీడ్!"

నాపేరు శ్రీవల్లి. ఈ మధ్యనే ఓ ఫ్రెండ్ యింట్లో పరిచయమయ్యింది. పేరు శ్రీను. బస్ స్టాండ్ నుంచి ఎక్కువయ్యింది."

"మరి, యివాళ్టి ప్రోగ్రాం?"

"ఆ, పెద్దగా ఏమీ లేదు."

"ఆ! ఆ! అన్నీ కోతలు. నీ బాయ్‌ఫ్రెండ్. అదే శ్రీను యీ రాత్రికి గోడదూకి రాడని గ్యారెంటీ ఏమిటి?"

"ఛీ! పొండి మిస్, నాకు సిగ్గు!"

"ఓ.కే! ఓ.కె.! సిగ్గు పడద్దులే. సాయంత్రానికి కాస్త దాచుకో!"

అందరూ యిదే ధోరణి.

వాళ్లందరూ ఏం మాట్లాడుకుంటున్నారో ఓ చివర్న నిలబడిన పధ్నాలుగేళ్ల పావనికి ఏమీ అర్థం కావడం లేదు. చివరికి అర్థమయ్యేసరికి, ఎంతో బాద వేసింది. 'వీళ్లకందరికి బాయ్‌ఫ్రెండ్స్! హ్! మరి, నేను అందంగా లేనా? మరి... మరి నాకెందుకు లేరు బాయ్ ఫ్రెండ్స్?"

యీ అంతర్మథనానికి అంతం అనేది ఎక్కడ?

నెక్స్‌డే సమీపంలోనే వున బస్‌స్టాప్‌లో!

'ఫెయిర్ అండ్ లవ్లీ' తో నీట్‌గా తయారయ్యి, బస్‌స్టాప్‌కు వచ్చి చేరింది పావని.

మరి... మరి ఆ పధ్నాలుగేళ్ల పావని ప్రేమను పొందగలిగే పావన కళ్యాణమూర్తి ఎవరో కదా మరి! ■

**మనీషను ఓదార్చాడు**

ఇంకెవరు, బాడీ ఖాన్ సల్మానే. ఇటీవల డ్రెస్ డిజైనర్ అన్నాసింగ్ నిశ్చితార్థం జరిగినప్పుడు, బాలీవుడ్ జనమంతా అక్కడే వున్నారు. అందరిలోనూ ఓ మూలగా నిలబడి పాపం, ఎందుకో బాధ పడుతున్న మనీషాకోయిరాలా కనిపించిందట. సరాసరి ఆమె దగ్గరికి వెళ్లి, "చూడు



మాన్యా (మనీష ముద్దు పేరు), నీ బాధ తీరేలా ఎవరి భుజం మీదైనా తల పెట్టుకుని ఏడ్చేస్తే సరిపోతుంది. ఓ సారి బాగా ఏడ్చెయ్యి" అని ఓదార్చాట్ట. పాపం, అప్పటికే కట్టలు తెచ్చుకుంటున్న దుఃఖంతో వున్న మాన్య భోరుమందట. మాన్యను ఓదార్చాడు సరే. మరి తననెవరు ఓదారుస్తారు? అని జనం గుసగుస లాడుకుంటున్నారట.